క్లుప్తంగా

వికలాంగుల మహాగర్జనకు తరలిరావాలి


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

అచ్యుతాపురం : వికలాంగుల మహాగర్జనకు తరలిరావాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు మేరుగు నూకరాజు కోరారు. ఈ ఈమేరకు పూడిమడక వివేకానంద ట్రస్టు ఆవరణలో చలో అమరావతికి సంబంధించి పోస్టర్‌ను ఆవిష్కరించారు. వికలాంగుల హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంధవరపు రాజు,తోట ధనలక్ష్మి,కాసులు,రాము పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రవచనాలు


ప్రభూజీని సత్కరిస్తున్న పాలకవర్గ సభ్యులు

అనకాపల్లి: గౌరీపంచాయతన దేవస్థానం ఆధ్వర్యంలో స్థానిక కొణతాల సుబ్రహ్మణ్యం హాలులో బుధవారం రాత్రి ఆధ్యాత్మిక వేత్త, రచయిత భక్తి వేదాంత విద్యపీఠం గౌరంగధర్మన్ ప్రభూజీ శ్రీకృష్ణ కథామృతం ప్రవచనాలు భక్తులు ఎంతగానో ఆకట్టుకున్నాయి. అంతకుముందు పంచాయతన పాలకవర్గ సభ్యులు ఆయన్ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గౌరీ పంచాయతీ దేవస్థానం అధ్యక్షుడు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా సూర్యారావు


ట్రస్టు నూతన కార్యవర్గం

అనకాపల్లి: జీవీఎంసీ విలీన గ్రామమైన కేఎస్ఆర్ పేట శ్రీరామ వేంకటేశ్వర చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడిగా కాండ్రేగుల సూర్యారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం స్థానిక దేవాలయం ఆవరణలో ఎన్నిక నిర్వహించారు. ట్రస్టు చైర్మన్‌గా తాడి రామకృష్ణ, ముఖ్య పోషకులుగా శ్రీరామదాజు గోవిందరావు, కార్యదర్శిగా గంగుపాము తాతారావు, కోశాధిరిగా చూచుకొండ రమణ, సలహాదారులుగా దొడ్డి వెంకటరావు, గుంగుపాం నాగేశ్వరరావుతోపాటు మరో పది మంది సభ్యులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ పై కమిటీ రెండేళ్లపాటు పని చేస్తుందన్నారు.

ఘనంగా పోతురాజుల బాబు పండగ


పోతురాజులబాబుకి పూజలు చేస్తున్న భక్తులు

రోలుగుంట : శరభవర గ్రామంలో గురువారం పోతురాజులబాబు పండగ ఘనంగా జరిగింది. ఉత్సవ కమిటీ చైర్మన్ దోసపత్ని రాజు ఆహ్వానం మేరకు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తనయుడు సూర్య వచ్చి పోతురాజులబాబుని దర్శించుకున్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి రావాలని, మరలా జగన్ ముఖ్యమంత్రి కావాలని, తన తండ్రి ధర్మశ్రీ ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలుపొందాలని ప్రత్యేక పూజలు చేశారు. వైస్ ఎంపీపీ దోసపత్ని వరలక్ష్మి, ఉత్సవ కమిటీ చైర్మన్ దోసపత్ని రాజు, పంచాడ చినరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎం.అలమండలో గడ్డి వాము దగ్ధం

దేవరాపల్లి : మండలంలోని ఎం. అలమండ పోతల వారి కల్లాల్లో గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు గడ్డి వాములు దగ్ధమయ్యాయి. సమీపంలోని విద్యుత్ తీగలు తగిలి షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి ఈ ప్రమాదం జరిగిందని బాధిత రైతు పోతల గోవింద్ తెలిపారు. తామంతా మంటలను అదుపు చేయగలిగినా గడ్డి వాములు పూర్తిగా దగ్ధమవ్వడంతో పశువులకు పశు గ్రాసం లేకుండా పోయిందని అతను ఆవేదన వ్యక్తం చేశారు.

శివరాత్రి వేడుకలకు ఏర్పాట్లు


నామవరంలో కొలువైన మహాశివుడు


మునగపాకలోని లింగరాయి గుడి

మునగపాక : స్థానిక మెయిన్‌రోడ్డులోని లింగరాయి గుడి వద్ద శివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపట్టారు. వాడ్రాపల్లి దక్షిణేశ్వర స్వామి ఆలయంలో కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ చైర్మన్ పరమేశ్వరరావు తెలిపారు. సిరసపల్లిలోని వీరభద్రస్వామి ఆలయం, నాగులాపల్లిలోని పురాతన శివాలయం, మునగపాకలోని సాంబశివుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పార్వతీ పరమేశ్వరులను దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

శివపూజలకు ముస్తాబైన శివాలయాలు

కోటవురట్ల: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాలు సిద్ధమయ్యాయి. మండలంలోని కోటవురట్లలోని శ్రీ ఉమారామలింగేశ్వర ఆలయం, చిన లింగాపురంలోని శ్రీ దుర్గామల్లేశ్వర అయ్యప్ప ఆలయం, యండపల్లి శివారు శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి ఆలయం, పందూరు వరాహనది తీరాన ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాలలో శివరాత్రి వేడుకలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

పాయకరావుపేట

నేడు మహాశివరాత్రి సందర్భంగా మండలంలో గల శివాలయాలను అలంకరిస్తున్నారు. పట్టణంలో రాజుగారి బీడు, లింగాలకాలనీ, బృందావనం ఆలయాలతో పాటు మండలంలో గల గోపాలపట్నం, పెద్దిపాలెం, సత్యవరం నామవరం గ్రామాల్లో గల శివాలయాల్లో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక అలంకరణలు చే

ఎస్.రాయవరం : మండలంలో పలు శివాలయాలు శుక్రవారం రాత్రి శివజాగరణకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రసిద్ధి చెందిన శివాలయాలు పెదఉప్పలం బ్రహ్మలింగేశ్వరస్వామి, సర్వసిద్ది సిద్ధి లింగేశ్వరస్వామి, ఎస్.రాయవరం బుగ్రేశ్వరస్వామి, వేమగిరి కాశీవిశ్వేరస్వామి, దార్లపూడి వరహాలింగేశ్వర స్వామి తదితర శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. శుక్రవారం శివునికి ప్రత్యేక పూజలతో పాటు జాగరణ భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్టు ఆలయ నిర్వాహకులు చెప్పారు.

అధినేతకు ఆత్మీయ స్వాగతం





సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కశింకోట హెలీప్యాడ్ వద్ద సాదర స్వాగతం పలుకుతున్న పాయకరావుపేట వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు, పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, యలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి, జిల్లా వ్యవసాయ మార్కెట్ సలహా మండలి చైర్మన్ చిక్కాల రామారావు

దేవాలయాల్లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు పెరగాలి


మూలపేట ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రచారం చేస్తున్న దృశ్యం

మునగపాక: దేవాలయ కేంద్రంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు తరచూ నిర్వహించాల్సిన అవసరం ఉందని సమరసత సేవా ఫౌండేషన్ యలమంచిలి సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు కోరారు. మండలంలోని మూలపేటలో గురువారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ కేంద్రంగా వారం వారం భజనలు అలాగే ప్రతి పౌర్ణమికి సామూహిక హారతి, ఏకాదశి పర్వదిన సందర్భంగా నగర సంకీర్తనలు , ప్రతి రెండవ శనివారం సత్సంగం కచ్చితంగా జరిగేలా చూడాలన్నారు. అలాగే హిందూ ధర్మ పరిరక్షణకు పాటుపడాలన్నారు. దేవాలయాల్లో అనునిత్యం ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆడారి శివ,ఆడారి నాగలక్ష్మి, ఆదిలక్ష్మి, నూకతల్లి, వరలక్ష్మి పాల్గొన్నారు.

అసమానతలు లేని సమాజం కోసం పోరాటం


మాట్లాడుతున్న రూపాదేవి

అనకాపల్లి: ప్రపంచంలో మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగా నేటికీ చూస్తున్నారని శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ సీహెచ్.రూపాదేవి అన్నారు. గురువారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆమె మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం సమానత్వం కోసం పోరాడి సాధించుకున్న దినంగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మహిళను వ్యాపార సరకుగా చూస్తున్నారని, అశ్లీల సాహిత్యం, వ్యాపార ప్రకటనలతో మరింత లైంగిక వేధింపులు పెరిగాయని, పని ప్రదేశంలో ఇబ్బందులు పడుతున్నారని, కనీస వేతనాలు అమలు కావడం లేదని వాపోయారు. ఈ నేపథ్యంలో మహిళలందరూ ఐక్యంగా కలిసి అసమానతలు లేని సమాజం కోసం పోరాడాలని ఈ నెల 15వ తేదీ వరకు మహిళా దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు శ్రీలక్ష్మి, శ్రామిక మహిళా సమన్వయ కమిటీ నాయకులు తనూజ, కాసులమ్మ, పి.మాణిక్యం, డి.డి.వరలక్ష్మి పాల్గొన్నారు.

వీరనారాయణం హైస్కూలు విద్యార్థుల ప్రతిభ


డీఈవో ప్రతాపరెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉపాధ్యాయిని సుజాత

మాడుగుల రూరల్ : ఏపీఈఎండీపీ ప్రాజెక్టు కింద రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో వీరనారాయణం హైస్కూల్ విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించిన బయోప్లాస్టిక్ ప్రాజెక్టుకు ప్రథమ బహుమతి పొందారు. హైస్కూలు విద్యార్థులు జశ్వంత్, కోల్లూరు సూర్యభగవాన్, శ్యామ్ శశాంక్, ఊట వంశీకృష్ణ, సలాది శ్యామ్ కర్రపెండలం దుంప పిండి, అరటిపండ్ల తొక్కలు, కూరగాయల తొక్కలతో బయోప్లాస్టిక్ ప్రాజెక్టుగా కప్పులు, ప్లేట్లు తయారు చేశారు. వీరికి విజయవాడలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రశంసాపత్రం, జ్ఞాపికలను డీఈవో ప్రతాప్‌రెడ్డి, ఇతర ఉన్నత విద్యాశాఖాధికారుల చేతుల మీదుగా అందజేశారు. ప్రాజెక్టుకు సైన్సు ఉపాధ్యాయురాలు వి.సుజాత గైడ్‌గా వ్యవహరించారు. ఆయా విద్యార్థులు, ఉపాధ్యాయినిని హెచ్ఎం జగన్నాథరావు, ఉపాధ్యాయులు, స్కూలు కమిటీ చైర్మన్ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అభినందించారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

అనకాపల్లి: స్థానిక స్టేట్ బ్యాంకు గ్రామీణ ఉపాధి శిక్షణ సంస్థ కార్యాలయంలో టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న ఎనిమిది మంది మహిళలకు రీజనల్ మేనేజర్ కె.జగదీశ్వరరావు గురువారం కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుట్టు శిక్షణతో మహిళలు స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బి.విజయకుమార్ పాల్గొన్నారు.

ఘనంగా టెన్త్ విద్యార్థులకు వీడ్కోలు



ఆకట్టుకున్న విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శన

రావికమతం : కొత్తకోట హైస్కూల్ 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. హైస్కూల్ కమిటీ చైర్మన్ అడ్డూరి నానాజీ, హెచ్ఎం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి విద్యార్థులు, వారి తల్లితండ్రులు హాజరయ్యారు. విద్యార్థులు పరీక్షలు బాగా రాసి మంచి ఫలితాలు సాధించాలని సర్పంచ్ కోన లోవరాజు, ముఖ్య నాయకులు కోరారు. అనంతరం అంతా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

టెన్త్‌లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

ఎస్.రాయవరం : పది పరీక్షల్లో ప్రతి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు , పాఠశాలలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని యలమంచిలి డిప్యూటీ డీఈవో పి.అప్పారావు అన్నారు. పెదగుమ్ములూరు ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన డిప్యూటీ డీఈవో అప్పారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు ఉపాధ్యాయులు తోడ్పాటునిస్తే మంచి ఫలితాలు సాధిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థులకు అల్పాహారం అందించిన దాతలను సత్కరించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు మణిరాజు, వెలగా శ్రీనివాసరావు,స్థానిక ఉపాధ్యాయులు పీఆర్‌టీయు నాయకులు పాల్గొన్నారు.

హైరిస్క్ గర్భిణులకు మెరుగైన వైద్యం

కె.కోటపాడు : గర్భిణుల్లో హిమోగ్లోబిన్ 9 శాతం కన్నా తక్కువ ఉంటే వారిని హైరిస్క్‌గా గుర్తించాలని చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల తెలిపారు. ఆశ డే సందర్భంగా ఆశ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. హైరిస్క్ గల గర్భిణులను ముందుగా గుర్తించి మెరుగైన వైద్యం అందిస్తే తల్లీబిడ్డ క్షేమంగా ఉంటారన్నారు.

5 లీటర్ల నాటుసారాతో మహిళ అరెస్టు

చీడికాడ : మండల కేంద్రం చీడికాడలో మహిళ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన నాటుసారాని స్వాధీనం చేసుకుని ఆమెను అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్ఐ నారాయణరావు గురువారం రాత్రి తెలిపారు. చీడికాడ గ్రామానికి చెందిన నాగేటి కాంతమ్మ అనే మహిళ ఇంట్లో ఉంచిన 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకుని, అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

సీఎం సభకు తరలిన జన సందోహం


మామిడివాడ నుంచి బయలుదేరిన మహిళలు


కోటవురట్ల: కె.వెంకటాపురం నుంచి తరలివెళ్తున్న అక్కాచెల్లెమ్మలు

రాంబిల్లి: మండలంలోని పలు గ్రామాల నుంచి గురువారం జనసందోహం సీఎం సభకు తరలివెళ్లారు. పిసినికాడ వద్ద నిర్వహించిన సీఎం వై.ఎస్. జగన్ సభకు పలు గ్రామాలకు చెందిన మహిళలు, ప్రజాప్రతినిధులు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు , వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు బస్సులు ఇతర వాహనాల్లో తరలివెళ్లారు.

జగనన్నకు తోడుగా కదిలిన అక్కా చెల్లెమ్మలు

కోటవురట్ల : జగనన్నకు తోడుగా అక్కాచెల్లెమ్మలు కదిలారు. మళ్లీ జగనన్నే సీఎం కావాలంటూ అనకాపల్లికి తరలివెళ్లారు. అనకాపల్లి జిల్లా పిసినికాడలో గురువారం జరిగిన వైఎస్సార్ చేయూత కార్యక్రమానికి మండలం నుంచి భారీగా మహిళలు తరలివెళ్లారు. సీఎం జగన్ నాలుగో విడత వైఎస్సార్ చేయూత నిధులు విడుదల చేస్తున్న సందర్భంగా కృతజ్ఞతలు తెలిపేందుకు వెళ్లారు. తమ కోసం నిరంతరం ఆలోచించే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షించారు. మండలంలోని 25 గ్రామ పంచాయతీల నుంచి మహిళలతో పాటు నాయకులు సీఎం సభకు తరలివెళ్లారు.

చేయూతకు సందడిగా....

మునగపాక : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే వైఎస్సార్ చేయూత కార్యక్రమానికి మండలం నుంచి పెద్ద ఎత్తున మహిళలు, పార్టీ నేతలు గురువారం బయలు దేరారు. అనకాపల్లి మండలం పిసినికాడ పంచాయతీ దరి ప్రాంగణంలో చేపట్టిన చేయూత కార్యక్రమానికి హాజరైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభకు పార్టీ శ్రేణులు, మహిళలు ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు. జై జగన్ జైజై జగన్ అంటూ నినదించారు. దీనిలో భాగంగా మునగపాకలో మహిళలతో కూడిన వాహనాలను వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చి


యలమంచిలి : సీఎం సభకు వెళుతున్న బస్సులను జెండా ఊపి ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రమాకుమారి


సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సభకు తరలివెళుతున్న పాటిపల్లి పంచాయతీ మహిళలు

యలమంచిలి: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు చేయూత పథకం అందించే కార్యక్రమంలో భాగంగా గురువారం అనకాపల్లి జిల్లా కశింకోటలో జరిగిన సభాస్థలికి యలమంచిలి పట్టణం ,మండలం నుండి అధిక సంఖ్యలో డ్వాక్రామహిళలు, చేయూత లబ్ధిదారులు,వైఎస్సార్‌సీపీ నేతలు బస్సుల్లో వెల్లువాలా తరలివెళ్లారు.యలమంచిలి పట్టణంలో సీఎం జగన్ సభకు వెలుతున్న బస్సులను మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి జెండా ఊపి ప్రారంభించారు, ధర్మవరంలో బస్సులను మున్సిపల్ వైస్ చైర్మన్‌లు బెజవాడ నాగేశ్వరరావు,అర్రెపు గుప్తా జెండా ఊపి ప్రారంభించారు.